"ఇంటికెళ్ళటానికి డబ్బులున్నయ్యా"నేను.

"గురవయ్యాగారికాడే వున్నాయి. నాకు వచ్చే పైసలు మళ్ళీ వెళ్ళటానికి యిస్తానని చెప్పి వుంచారు. ఇపుడు అడిగితే కొట్టారు." కోపంగా ఆ కుర్రవాడు.

"ఆ డబ్బో వస్తే వెళతావా?" నేను.

"ఎందుకూ వెళ్ళను?"

"అడిగి తీసుకొని యిమ్మంటావా?" నేను.

"అమ్మో! మళ్ళీ కొట్టటం చేస్తారు. వద్దూ లెండి!" కుర్రాడు.

గోపాలకృష్ణ అలాగే వింటున్నాడు. నాకూ ఏమిటోగా వుంది. ఈ చిక్కు విడి యీ కుర్రవాడు, హాయిగా యింటికి చేరితే బాగుండు కదా అని బాధ వేసింది. సహాయం చెయ్యటం కుదరదు. వద్దంటున్నాడు. గు ర వ య్య తో నాలాటివాడు పెట్టుకోవటం తగదు, అనవసరం. ఇంటికి వెళితే తిరిగి వస్తాడా యీ కుర్రవాడు? అదే అడిగాను.

"ఎందుకు వస్తాను? ఏమో మరి. మా నాన్న మళ్ళీ కొట్టితే ఇంకా యెక్కడికైనా వెళ్ళి వుంటాను. ఇక్కడ రాను," కు ర్ర వా డు లోపల్నుంచీ మనిషిరావటం చూసి లోపలకు వెళ్ళిపోయాడు. నాకు మనసులో దేవినట్లుగా వుంది. లోకమంటే తెలియకుండానే తల్లిదండ్రుల్ని వదిలి, బ్రతుకుతెరువుకోసం ఒక యిల్లు అనేది లేకుండా, ఎక్కడకుబడితే అక్కడకు మూట సర్దుకొని పోవటానికి సిద్ధపడే యీ కుర్రవాడు! ఏమిటిది, ఏమిటిది? ఏం కావాలి నీకు? ఎవరికి? ఎందుకు? రామయ్యగారి మేడా? గోపాలుడి అద్దెకొంపా? ఎగిరిపోయిన తాటాకులా? బ్రతుకులా? టీ గ్లాసు వణికింది. నోరు కాలింది. ఎంత ఆలోచించినా తట్టని సమాధానం మెదడులోకి దానంతటదే తోసుకువస్తున్నట్లుంది. సంఘం. మనిషి. డబ్బు. బ్రతుకుతెరువు. ఆశ. పోలిక. నిరాశ. తపన. అసహ్యం. ఛీఛీ. కొట్టుకుపో. చచ్చిపోతే? ఆనందంలో బాధ. బాధలో ఆనందం. కేరళలో ఏ పొలంలోనో పనిచేస్తుండే తండ్రి. లేదా త్రాగి పండుకొనే తండ్రి ఇల్లు ఏ ద ం టే ఆకాశం వంక చూపి నవ్వే ఎగతాళి Nothing is is in what is and also conversely.తడికెలస్థానే ప్రహరీగోడలు. మేడలస్థానే పునాదిరాళ్ళు. వర్షంలో సోఫా సెట్టు. వూబిలో వెంకట్రామయ్య. పాపం....అయ్యో. అదంతేనోయ్. నువ్వే గొప్పవాడివికావు. బాధపడిలాభంలేదు. కేరళకుర్రోడు. కేరళలో వెంకట్రామయ్య మేడ. వెంకట్రామయ్య మేడలో కేరళ కుర్రోడు. ఎవరికి భయమనవసరం. నేనున్నా.నేనంటే సంఘం. సంఘమంటే మనమంతా—అనుకుంటే, తెలుసుకుంటే. గురవయ్య హోటల్లో వెంకట్రామయ్య కొడుకు.


"గోపాల్ ఇందాకట్నుంచీ యి ం టి ని గురించి ఏకరువుపెట్టావ్. ఇపుడా కుర్రాడ్ని చూశాక నీకేమనిపిస్తోంది?" నేనడిగాను. 'ప్చ్' అని వూరుకున్నాడు. గోపాల్‌తో ఏదో చెప్పాలనిపిస్తోంది నాకు.

"ఎవరి బాధలు వాళ్ళవి. ప్రొద్దున్న కొత్తగా కట్టిన ఒక మేడ చూసి వచ్చిందగ్గర్నుంచీ యిల్లంటే ఏమిటని ఆలోచిస్తున్నా. మళ్ళీ నీవు కూడా నీ యింట్లో నీవు పడవలసివస్తున్న బాధలు చెప్పుకొచ్చావ్. కాని యి ం దు లో ఫలానావాడికి మేడ వుంది, నాకు లేదే అని బాధపడటంలోకాని, నీ బాధలో కాని నిజమైన కారణం ఎంతవరకు వుందంటావ్?"

"ఏదో పాపం! ఏం చెప్పగలం," గోపాలకృష్ణ జాలిగా.

"ఇంటినిగురించి ఒక విషయం చెపుతున్నా డా. మానవుడు సంతృప్తిలేనివాడు. లేనిదాని కోసం ప్రాకులాడటం, లేనిది ఉన్నట్లుగా నటించటం చేస్తూనేవుంటాడు. ఎవరో యెందుకు? నా ఇల్లు బాగుండాలని కోరుకోవటం యితరుల్ని మెప్పించటానికేగానీ నాకోసం కాదు. ఎక్కడైనా ఎవడైనా యింతే. ఆఖరికి సర్దుబాటు ప్రయత్నం మనిషికి తప్పనిసరి. ఇంటిని గురించి సమస్య ప్రతి ఒక్కరికీ వుండి తీరేదే. కానీ ఆయిల్లే ఒక సమస్య కాకూడదు ఎన్నిచోట్ల ఎంతకాలం తిరిగినా మనం తిరిగిరాక తప్పనిచోటు యిల్లు. ఆ యింట్లో సుఖపడటానికి ప్ర య త్నం చెయ్యాలిగానీ కష్టాలు కావాలని తెచ్చి పెట్టుకొంటే ఎలా?" నేను.

తరువాత నేను యింటికి చాలా హాయిగా త్వరగా వెళ్ళగలిగాను. □




"పెళ్ళాం పుట్టింటికెళితే మగవాడికి కావలసినంత రిలీఫ్—" ఈజీఛెయిర్‌లో కూర్చుని అనుకున్నాడు రాంబాబు....వాళ్ళ మామగారి దగ్గర్నుంచి లె ట ర్ వచ్చింది. "అమ్మాయిని పంపించండి....పది రోజులు ఉంచుకుని పంపిస్తాం—" అన్న దే దాని సారాంశం. ఎగిరి గంతేశాడు రాంబాబు. ప్రమోషన్ ఆర్డర్స్ చూసుకొన్నంత సంబరపడిపోయాడు.

మధ్యాహ్నం లంచ్‌కి యింటికి వెళ్ళివెళ్ళగానే లెటర్ చూపించి, "ఏమిటి నీ వుద్దేశ్యం?" అన్నట్టుగా భార్య ముఖంలోకి చూశాడు.

"నాకూ మా.అమ్మను చూడాలనుంది. రేపు జీతాలు రాగానే వెళతాను" అంది....

"వెళతానంటావ్. నీకేం? ఆ పది రోజులు నేనెంత అవస్థపడాలో....నీకు దూ ర ం గా వు ం డ ట ం మరీ కష్టం...." అన్నాడు రాంబాబు.

"అబ్బో! ఏం మాటలు....మీకేం హాయిగా కాలక్షేపం చేస్తారు" అన్నది.

"అంతే! నీకంతా వేళాకోళంగా ఉంటుంది" అన్నాడు.

ఆ రోజు ఉదయం భార్యను, నలుగురి పిల్లల్ని రైలెక్కించి వచ్చాడు రాంబాబు.... తలంటుకున్నట్లుగా వుంది ప్రాణం....పిల్లల గొడవలలో రోజూ సతమతమయ్యేవాడు. చదివిన చదువుకు తగని వుద్యోగం. గుమస్తాగిరి. చాలీచాలని కొంప....కొంప! అదే గది! అదయినా నానా అవస్తలు పడితే దొరికింది. గొర్రె తోకలాంటి జీతం—జీవితం. వీటన్నిటికీ తోడు భార్యామణి విసుగులు, ఛీకాకులు, కోపాలు—ఆమె సాధారణ కోర్కెలు తీర్చ లేని తను....ఇవన్నీ....ఎన్నో....!

సినిమా చూడక ఎన్నాళ్ళయింది (ఎన్నేళ్ళయింది). పెళ్ళయినకొత్తలో ఏం చూశాడో. అంతే. యేదయినా పిక్చర్‌కు వెళ్ళాలి. ఈ రొటీన్ లైఫ్‌నుండి కొంత తప్పుకుందాం.... ఆలోచనలనుంచి తేరుకొని నీట్‌గా తయారయి, యింటికి (అదే గదికి) తాళంవేసి ఈల. వేసుకుంటూ బయలుదేరాడు రాంబాబు.

రాంబాబు హుషారు చూసి పక్కింటి తాయారమ్మ ముక్కుమీద వేలేసుకుంది.

*        *        *

రాంబాబు హాలులోకి వెళ్ళి కూర్చోగానే పిక్చర్ మొదలయింది. హుషారుగా సాగుతోంది. అది ఒక లవ్ స్టోరీ.హీరోయిన్ను చూస్తుంటే రాంబాబుకు తేజోమయి గుర్తుకొచ్చింది.... టీనేజీ వెలగబెట్టే రోజుల్లో తను లవ్‌లో పడ్డాడు. వాళ్ళ యింట్లో ఒక రూమ్ అద్దెకు తీసుకొని వుంటుండేవాడు. అప్పుడు తేజోమయి ఇంటర్ చదువుతుండేది. అప్పుడప్పుడు తన రూంకు వచ్చి అర్థం కాని లెసన్స్ చెప్పించుకుపోతూ వుండేది. సెలవరోజుల్లో తనతో కనీసం గంటయినా కాలక్షేపం చేయకుండా వుండేది కాదు. మొదట్లో ఆమెపట్ల ఎటువంటి అభిప్రాయం లేదు తనకు. రానురాను ఇద్దరి మధ్యా అవగాహన యెక్కువయింది. పండగ పబ్బాలకు వాళ్ళింట్లోనే భోజనం. తేజోమయితో ప్రతిరోజు ఒక గంటయినా మాట్లాడందే తోచని పరిస్థితి యేర్పడింది. వాళ్ళ నాన్నగారి పర్మిషన్‌తో సినిమాలకు కూడా వెళుతుండేవాళ్ళు. తను 'మంచివాడు' అనే విశ్వాసం కుదిరింది వాళ్ళల్లో. తనతో యెక్కడికయినా యెటువంటి అభ్యంతరం లేకుండా పంపేవాళ్ళు. ఇద్దరి మధ్య యీ చనువు ప్రేమరూపు దిద్దుకుంది. వీలుచిక్కినప్పుడల్లా యిద్దరూ యెదురెదురుగా కూర్చుని యేవేవో మాట్లాడుకుంటూ, కళ్ళల్లోకి అదేపనిగా చూసుకుంటూ కదిలే కాలాన్ని గమనించకుండా గడిపేవాళ్ళు....

ఆ రోజు ఉగాది....

ఉదయమే తలస్నానం ముగించి ప్రోగ్రాం గురించి ఆలోచిస్తూ కూర్చున్నాడు రాంబాబు. ....ఇంతలో చేతిలో గిన్నెతో ప్రవేశించింది తేజోమయి....కన్నార్పకుండా కొన్ని క్షణాలు అలాగే చూస్తుండిపోయాడు రాంబాబు.... తలంటుకుని వదులుగా జడ వేసుకుంది.ముఖాన కుంకుమబొట్టు. చారడేసి కళ్ళకు కాటుక దిద్దుకుంది. మామిడి చిగురు రంగు పట్టు పరికిణీ• అదే కలర్ జాకెట్, తెల్లటి వోణీ....గువ్వలాగ వుంది తేజోమయి....పాలపొంగులాంటి వయసు అదే పనిగ పమిట చాటు నుంచి తొంగి చూస్తోంది....

"ఏదో వూహా లోకంలో వున్నట్టున్నారు" అంటూ పలకరించింది.

"ఆఁ....అబ్బే....యేంలేదు."

"చేయి పట్టండి—ఉగాది పచ్చడి."

తీసుకున్నాడు రాంబాబు.

"ఈరోజు నిన్ను ఇలా చూస్తుంటే ఏమనిపిస్తోందో తెలుసా?" తేజోమయిని చూస్తూ అన్నాడు రాంబాబు.

"ఊఁ. ఏమనిపిస్తోంది!"

"అమాంతం వాటేసుకొని ఆ బుల్లి పెదాలను తడిచేయాలనిపిస్తోంది."


"అబ్బో!....ఆశే!"

"ఆశను నిజం చేయలేవా?" అంటూ ఆమె చేతిని పట్టుకున్నాడు రాంబాబు.

"ఏమిటది....ఎవరయినా చూస్తారు" భయపడుతూ, బిడియపడుతూ, చేతి స్పర్శకు








స్పందిస్తూ వణికే పెదాలతో అంది.

"ఎవరికీ కనిపించం....ఇటు ప్రక్కకు రా" అంటూ తలుపు చాటుకు తీసుకొని, ఆమెను దగరగా లాక్కొని, ఆ చక్కని బుల్లి పెదాలకు తన పెదాలను చేర్చాడు....

ఆ స్పర్శకు ఆమె శరీరం పులకరించింది.

అణువణువూ స్పందించింది.

కనులు అరమోడ్పులయాయి.

ఒళ్ళంతా మత్తు ఆవరించింది.

అతని తలను మరింత దగ్గరగా లాక్కొని అతనితో పోటీపడింది....

సినిమా చూస్తున్నంతసేపూ రాంబాబుకు తేజోమయే గుర్తుకు వచ్చింది. ఆమె ఆలోచనలతోనే ఇల్లు చేరాడు.

*        *        *

రాంబాబు ఆఫీసునుండి వచ్చేసరికి ఆరు దాటింది. వచ్చీరాగానే కాస్త టీ పెట్టుకుని తాగాడు. అదే స్టవ్‌మీద అన్నం పడేసి, పెళ్ళినాటి ఆల్బం తీసుకొని తిరగేస్తూ కుర్చీలో కూర్చున్నాడు....

బిందూ (భార్య) పెళ్ళిఫొటోల్లో యెంత బాగుందో....ముఖ్యంగా ఆ కళ్ళు. ఎంత చక్కటి కళ్ళు. ఆ కళ్ళు చూసి కదూ తను చేసుకుంది....

పెళ్ళయిన మొదటి సంవత్సరం యెంత హాయిగా గడిచిపోయిందో....అప్పుడు యీ లోకంలో తనూ, బిందూ తప్ప యింకెవరూ లేరనిపించేది. ఎంతో వినయంగా, అణకువగా సంచరించేది. ఎప్పుడూ ముఖంలో చిరునవ్వు. మరి యిప్పుడో!....ప్రతి చిన్న విషయానికీ విసుక్కుంటుంది. సంసారం చేస్తూ ఇన్నాళ్ళయింది—కొంపలో ఏమీ అమర్చుకోలేక పోయాం—అంటూ గొణుగుతుంది....ప్రతి దానికి బాధపడుతుంది. తను యెంతగానో లాలించి, బుజ్జగించి పరిస్థితులు వివరిస్తాడు. కాని ఆమె ధోరణి ఆమెదే! తను మాత్రం యేం చేయగలడు—ఆమె కోరేవి గొంతెమ్మ కోర్కెలు కాకున్నా, అవి తీర్చే మార్గం తనకు కనిపించ లేదు....నలుగురి పిల్లలకు పాల డబ్బాలు పోసి పెంచేసరికి తల ప్రాణం తోక్కొచ్చింది. ఏదో విధంగా డబ్బులు అప్పుగా పుట్టినా పాలడబ్బాలు దొరికేవికావు. బోలెడంత డబ్బు పోసి బ్లాకులో అతి కష్టం మీద సంపాదించగలిగేవాడు. ఆ బాధ పగవాడికక్కూడ వద్దు....

తనకు దురభ్యాసాలేమీ లేవు. సంపాదించేదంతా సంసారానికే పెడుతున్నాడు! తన కనేవి వేరే స్వంత ఖర్చులు లేనేలేవు. తన జీవితంలో

ప్రవేశించిన 'బిందూ' జీవితం సుఖమయం చేయాలని తనకుండదా?....అయినా పరిస్థితులు ఏ సరదాకు అవకాశం యివ్వలేదు. ఆమె అతి చిన్న కోరికలు కూడ తను తీర్చలేక పోయే వాడు. తన ఆర్థిక పరిస్థితులు అలాంటివి. అంతేకాని తన భార్యా పిల్లలు సుఖపడి పోతుంటే తను చూడలేక కాదు....ఆర్థిక యిబ్బందుల గురించి, పరిస్థితుల గురించి చెప్పాడు. అయినా మానసికంగా బాధపడుతూ, యెదుటివాళ్ళకు కూడ మనశ్శాంతి లేకుండా చేస్తుంది....ప్రతిరోజూ యింట్లో ఏదో రకంగా కలతలు....కలహాలు....తను యెంతగా నచ్చె చెప్పినా ఆమె వరవడి మార్చుకోదు....

అప్పుడు అనిపిస్తుంది........జీవితంలో ఆమెకు, ఆమె భావాలకు తగిన వ్యక్తి భర్తగా లభించి వుంటే బావుండేదేమోనని....సుఖపడి వుండేది. ఆమె కోరుకునే చిన్న చిన్న కోరికలతోపాటు పెద్దవికూడ తీర్చుకు నుండేది....

అన్నం మాడువాసన తగిలేసరికి ఆలోచనల నుండి తేరుకుని స్టవ్ దగ్గరకు పరుగెత్తాడు రాంబాబు. అన్నం బాగా మాడింది. ఆర్పే శాడు. కూర చేసుకో బుద్ధికాలేదు....స్నానం చేసొచ్చి అన్నం ముందు కూర్చున్నాడు....వెళ్ళేముందు 'బిందూ' పచ్చళ్ళు చేసిపెట్టి మరీ వెళ్ళింది...."వేళకు భోజనం చేయండి. ఒట్టి పచ్చళ్ళతోనే భోజనం ముగించకండి.ఆరోగ్యం జాగ్రత్త...." అంటూ యెంతగానో చెప్పి వెళ్ళింది...."పిచ్చిపిల్ల....ఈ ఆర్థిక ఇబ్బందు లనేవి లేకుంటే బిందూ యెంతో మంచి పిల్ల...." అనుకొంటూ భోజనాల కుపక్రమిం చాడు.

*  *  *

ఆఫీసు పనిమీద హైద్రాబాద్ వెళ్ళాల్సి వచ్చింది రాంబాబుకి. పని చూసుకొని అలాగే వచ్చేటప్పుడు బిందూను, పిల్లల్ని తీసుకు రావచ్చు—అప్పుడే బిందూ వెళ్ళి పదిరోజులు దాటింది—అనుకుంటూ బ్రీఫ్‌కేస్ సర్దుకుని బయలుదేరాడు.

రాంబాబు ప్లాట్‌ఫాం మీదకు వచ్చేసరికి యింకా ట్రైన్ రాలేదు. గంటన్నర లేటని ఎనౌన్స్ చేశారు. 'అబ్బ! గంటన్నరే' అను కొన్నాడు. ఓ స్థంభాన్నానుకొని వచ్చే పోయే జనాన్ని చూస్తుండిపోయాడు.

కొద్ది దూరంలో బెంచీమీద నవదంపతులు కూర్చుని వున్నారు. పసుపుబట్టలు—కాళ్ళకు పారాణి యింకా అలాగే వుండిపోయింది. చుట్టూ వాళ్ళ బంధువులు కామోసు. నవ్వుతూ యేదో మాట్లాడుకొంటున్నారు. బహుశా పెళ్ళయి అమ్మాయిని తీసుకుని వెళుతున్నారులా వుంది....

వాళ్ళను చూస్తుంటే రాంబాబుకు గతం కళ్ళ ముందు కదిలింది....

పరిస్థితులు అనుకూలించే వుంటే తేజో మయి తనది కావల్సింది....వాళ్ళకు లేకలేక కలిగిన పిల్ల తేజోమయి. ఒక్కతే! ఎంతో గారాబంగా పెరిగింది....మనసులు కలసిన తాము యిద్దరూ ఒక్కటవుదా మనుకున్నారు. తీరా అంతా అనుకున్న తరువాత జాతకాలు కలువలేదట....ఏడాది తిరక్కుండానే తేజో మయి భర్తృవిహీన అవుతుందని చెప్పారుట. ....అంతే పెళ్ళి తప్పిపోయింది....

అసలు విషయం తరువాత తెలిసింది, వాళ్ళ నాన్నగారికి పెద్ద వుద్యోగం, వెనుక ఆస్థి వున్న కుర్రాడ్ని తేజోమయికి తేవాలని వుండేదిట....అలాగే చేశాడుకూడ. అప్పట్లో తనకింకా వుద్యోగమే లేదు. జాతకాల నాటకం ఆడి పెళ్ళిని తెలివిగా తప్పించాడు....ఇదంతా తేజోమయి ద్వారా తరువాత తెలిసింది.

తేజోమయి పెళ్ళికి తను వెళ్ళలేక పోయాడు....వాళ్ళకు దగ్గర బంధువు, తనకు స్నేహితుడు అయిన ఒకతనిచేత ప్రెజెంటే షన్ మాత్రం పంపగలిగాడు....

ఆ తర్వాత మళ్ళీ వాళ్ళ వూర్లో తేజో మయిని అనుకోకుండా చూశాడు. పురిటికి పుట్టింటి కొచ్చిందట. చక్కగా పలుకరించి వాళ్ళింటికి తీసుకువెళ్ళి మర్యాద చేసింది....అంతే మళ్ళీ యిప్పటివరకూ యెక్కడా తేజో మయి తటస్థపడలేదు....ఎలా వుందో....!



ఆలోచనలతో అరగంట గడిచి పోయింది.

"ఏమయినా మాగ్‌జైన్స్ తీసుకుందాం" అనుకుంటూ బుక్‌స్టాల్‌వేపు నడిచాడు రాంబాబు.

మాగ్‌జైన్స్ పరిశీలిస్తున్న అతని కళ్ళు ఒక్కసారి ఆనందాశ్చర్యాలతో విప్పారినై. క్షణకాలం యిది నిజమా! అనిపించింది. విచిత్రం! ఒకొక్కపుడు మనం ఎవరి గురించయితే ఆలోచిస్తూంటామో వాళ్ళే ప్రత్యక్ష మవుతుంటారు....తేజోమయి! అటు వేపుగా నిల్చుని యేవో మ్యాగ్‌జైన్స్ తీసుకొంటోంది. ....యిద్దరి కళ్ళూ ఒకేసారి కలుసు కొన్నాయ్....

దగ్గరయి కళ్ళతోనే మాట్లాడుకున్నారు.

"ఇది కలా! నిజమా!" తేరుకొని అన్నాడు రాంబాబు.

"అదే సందిగ్ధంలో వున్నా...." అంటూ నవ్వింది.

"కులాసా?"

"ఆఁ....ఇలాగే."

ఇద్దరూ యేవేవో వెంట వెంట మాట్లాడు కోవాలని—

మాటలు రాని స్థితి—మౌనంగా సంభా షించారు....

"కాఫీ తాగొద్దాం పద."

"అలాగే!"

ఇద్దరూ రెస్టారెంట్‌లో ఓ మూలగా కూర్చు న్నారు.

"అయితే ప్రస్తుతం మీరుండే దెక్కడ?" కాఫీ సిప్ చేస్తూ అడిగాడు రాంబాబు.

"వైజాగ్‌లో....ఈమధ్యనే మా వారికి బొంబాయి నుండి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది."

"అయితే మరి యిక్కడ...."

"పూర్తిగా చెప్పనీ....మా అమ్మగారిక్కడ వుంట్లో బాలేకపోతే చూసొస్తూ, ఇక్కడ ఓ స్నేహితురాలుంటే దిగాను. తీరా ఎంక్వయిరీ చేస్తే ఆమె టూర్‌లోవున్నట్టు తెలిసింది....తిరిగి వైజాగ్ వెళ్ళాలిప్పుడు...." అంటూ ఆగింది.

కాఫీ తాగటం పూర్తయింది.

కాసేపు యిద్దరూ మౌనంగా వుండి పోయారు.

"పిల్లలెంతమంది?" అడిగింది.

"దానికేం భాగ్యం—నలుగురు—మరి నీకో."

"ముగ్గురు."

తేజోమయిని పరిశీలనగా చూశాడు రాంబాబు.

కొద్దిగా వొళ్ళు చేసింది. నిండుగ, గంభీరంగ వుంది.

"ఇప్పుడు నువ్వేం చేస్తున్నావ్?"

"అదే! ఎదుగూ బొదుగూ లేని జీవితం—గుమస్తాగిరి."

"మీ భార్యామణి—పేరు హిమబిందు కదూ!—ఎలా వుంది?"

"ఆమెకేం బాగానే వుంది—ఆమెకే మనం బాగోలేం...."

"ఏం అలా అంటున్నావ్...." అంటూ క్షణం ఆగి,

"రాంబాబు—ఒక్క విషయం అడుగు తాను. సూటిగా సమాధానం చెబుతావు కదూ! ....మీ సంసారిక జీవితం సుఖంగా సాగటం లేదా?" అంది ముందుకు వంగి.

రాంబాబు తేజోమయి కళ్ళలోకి చూశాడు....

"తేజోమయి!........నా గురించి........నా సంసార విషయాలు యింతవరకూ ఎవరికీ చెప్పుకోలేదు....కాని యీ క్షణం నీ కన్నీ విప్పి చెప్పుకోవాలనిపిస్తోంది...." అంటూ రాంబాబు హిమబిందు మనస్తత్వం గురించి, తన స్వవిషయాలు అన్నీ విడమర్చి చెప్పు కున్నాడు.

అంతా విని తేజోమయి నిట్టూర్చింది.

కొన్ని క్షణాలు ఎవరూ మాట్లాడుకోలేదు.

"నా వ్యక్తిగత విషయాలు చెప్పి నీకు బోర్ కలిగించానేమో........" అన్నాడు రాంబాబు.

"ఛ!....అలా అనుకోకు....బోర్ కాదను

కుంటే నా జీవితం గురించి కూడా వింటావు కదూ!...."

ఆసక్తిగా ముందుకు వంగాడు రాంబాబు.

నుదుటికి పట్టిన చిరుచెమటను కర్చీఫ్‌తో తుడుచుకొంటూ;

"చక్కటి యిల్లు, కారు, అంతస్థు, అన్నీ ఉన్నాయి....ఏది కావాలన్నా, ఏది కోరుకొన్నా తెచ్చిపెట్టే అందమయిన భర్త లభించాడు. నాకు లేనిదంటూ ఏదీలేదు—ఒక్క మనశ్శాంతి తప్ప...."

అంటూ క్షణం ఆగింది తేజోమయి.

రాంబాబు ఆమె ముఖంలోకి చూస్తూండిపోయాడు.

"చూడు రాంబాబు.... భార్య తన భర్తను గురించి ఇలా బహిరంగంగా చెబుతున్నందుకు నన్ను మరోలా అర్థం చేసుకోకు....నువ్వన్నట్లు ఈ క్షణంలో నా బాధను నీతో పంచుకోవాలనుంది....ఆయనకు దురలవాట్లు రెండే రెండు....ఒకటి: తాగుడు....రెండు: వ్యభిచారం....ఆ దురలవాట్లను మాన్పించాలని నేనెంతగానో కృషి చేశాను....

నా ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి.... అనురాగంగా, ఆప్యాయంగా చూసుకుంటాడు. ....కాని ఎప్పుడు ఆ దురలవాట్ల ప్రస్తావన ఎత్తినా, తెచ్చినా, విసుక్కుంటాడు—కసురుకొంటాడు....తన అలవాట్లకు అడ్డు తగలొద్దంటాడు....నాకు యీ జీవితంమీద విరక్తి కలిగిన క్షణాలుకూడా లేకపోలేదు...."

రాంబాబుకు ఆ క్షణంలో ఒక సందర్భంలో భార్య అన్న మాటలు గుర్తుకు వచ్చాయి;

"....అనురాగం, ఆప్యాయతలు చూపుతూ భార్య అడిగే కోర్కెలన్నీ తీర్చే భర్తకు ఎటువంటి దురలవాట్లున్నా యెడ్జస్టయిపోవచ్చు...."

తేజోమయి తన జీవితం గురించి చాలా చెప్పింది.

"ప్రతి బ్రతుకులో ఏదో ఒక వెలితి!...." గొణుక్కున్నాడు రాంబాబు.

తేజోమయి అలసిపోయినట్లు కనిపించింది.

ఇంతలో ట్రైన్ ప్లాట్‌ఫాంమీదకు వచ్చిందని ఎనౌన్స్‌మెంట్.

అది రాంబాబు వెళ్ళాల్సిన ట్రైన్. ఇద్దరూ ఆ ఎనౌన్స్‌మెంట్ విన్నారు. కాని యెవరూ అక్కడ్నుంచి లేచేందుకు సిద్ధంగా లేరు. కనీసం యింకా కొంతసేపు ఒకరి గురించి మరొకరు చెప్పుకోవాలని, మాట్లాడుకోవాలని వారి మనసుల్లో వుంది....ఏదో బరువు తమ గుండెలనుండి దించుకుంటున్నట్లుగా ఫీలవుతున్నారు....

కొంత నిశ్శబ్దం తరువాత తేజోమయి అంది.

"జాతకాలంటూ మనల్ని ఒకరికొకరం కాకుండా చేశాడు మా నాన్న....జాతకాల పిచ్చిలో, భ్రమలో పడొద్దని ఆనాడు నువ్వెంత చెప్పినా, నేను ఒక విధంగా భయపడే నా జీవితాన్ని పాడుచేసుకొన్నా ననిపిస్తోంది....

ఒకర్నొకరు అర్థం చేసుకొని, ప... కలసిన మన జీవితాలుకూడ ముడిపడి యిప్పు డీ సమస్యలు వుండేవి కదూ!...." అంటూ రాంబాబువేపు ...ంద తేజోమయి.

ఆమెకు వెంటనే యేమీ జవాబివ్వలేదు రాంబాబు.

కొన్ని క్షణాల తరువాత అన్నాడు, "...డు తేజోమయి! మన జీవితాలు ఒకటయి ఉండినా ఇప్పుడు మన కెదురయిన సమస్యలు కాకుండా మరింకే సమస్యలయినా ఎదురయి ఉండేవేమో!....అనుకూల దాంపత్యం—అనేది నిజంగా ఒక గొప్ప అదృష్టం!....

నిజం చెప్పాలంటే....మనం జీవితంలో ఒకటి కాలేదని నేను బాధపడటం లేదు.... మనం ప్రేయసీ ప్రియులుగా విడిపోటమే హాయినీ, తృప్తినీ యిస్తోంది...."

తేజోమయి రాంబాబు కళ్ళలోకి చూసిందిి.

కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయింది.

"నిజం రాంబాబు. నువ్వన్నదాంట్లో చాలా నిజం వున్నది!....అప్పటి ఆ మధుర స్మృతులకు, ఆ తియ్యటి జ్ఞాపకాలకు చావనేది లేదు. ....ఈ బ్రతుకుల్లో అప్పుడప్పుడు అవి గుర్తు చేసుకుంటూ మననం చేసుకుంటూ బ్రతికేయగలం!...."

ట్రైన్ కదిలింది.

"మళ్ళీ ఎప్పుడో!....ఎక్కడో!...." ఇద్దరి మనసుల్లోనూ అనిపించింది. □

సీరియల్




వచ్చిన నాలుగు రోజులకే ప్రయాణమయిన కొడుకుని చూసి శాంతమ్మగారు తెల్లబోయింది. ఆవిడ ఎన్నివిధాల అడిగినా "పని కాలేదు—చాలా రోజులయిందని వచ్చేశా. మళ్ళా తొందరగా వచ్చేస్తాను" అని మాత్రం చెప్పేడు శేఖరం.

(4)